క్లుప్తంగా

నేడు సీపీఎం దీక్ష

భువనగిరిటౌన్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందని ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బీజేపీ వెంటనే బిల్లును ఆమోదించాలని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ అమలు కోసం జరిగే సీపీఎం దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బయో మైనింగ్ ప్లాంట్ ప్రారంభం



బయోమైనింగ్ ప్లాంట్ ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని గోల్డెన్ ఫారెస్ట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బయో మైనింగ్ ప్లాంటును గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్ అంజయ్య, ఆర్ఐ శ్రీధర్‌రెడ్డి, ఉద్యోగులు హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్, బద్దం భరత్‌కుమార్, ఎరుకల శ్రీకాంత్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులపై బాధ్యతగా వ్యవహరించాలి

భువనగిరి : తల్లిదండ్రులపై బాధ్యతగా వ్యవహరించాలని ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. ఆత్మకూర్ మండలం రాఘవపురం గ్రామానికి చెందిన మరిపల్లి నర్సయ్య తన కుమారులు తమ పోషణ పట్టించుకోవడం లేదని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్డీవో కృష్ణారెడ్డికి ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ఆయన విచారణ నిర్వహించారు. అనంతరం తండ్రి నర్సయ్య పేరు మీద 1.27 గంటల రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు పెద్ద కుమారుడు ప్రభుత్వ ఉద్యోగి అయినందున నెలకు రూ. 2వేలు, మిగిలిన ఇద్దరు కుమారులు నెలకు రూ. 1000 చొప్పున ఇవ్వడంతో పాటు తండ్రి పేరున రూ. 3.25లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు ఉల్లంగించిన వారిపై క్రిమిల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కుక్కల దాడిలో 80 గొర్రెలు మృతి

ఆలేరురూరల్: గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 80 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన ఆలేరు పట్టణంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు పట్టణానికి చెందిన ఎగ్గిడి సంపత్, అతడి భార్య మాధవి గొర్రెలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజు మాదిరిగానే బుధవారం సాయంత్రం గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలంలోని మందలోకి గొర్రెలను తోలగా.. రాత్రి మందపై కుక్కలు దాడి చేయడంతో 80 గొర్రెలు మృతిచెందాయి. మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. మండల పశువైద్యాధికారి చైతన్య, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితుల నుంచి వివరాలు తెలుసుకొని పంచనామా చేశారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. గొర్రెల కాపరులు సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లి నర్సింహులు బాధితులను పరామర్శించారు.

కాచారంలో 70గొర్రెలు ..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామానికి చెందిన ఎగ్గిడి సంపత్ చెందిన 70గొర్రెలు గురువారం కుక్కల దాడిలో మృతి చెందాయి. వివరాల ప్రకారం..బుధవారం రాత్రి పాకలో గ్రామంలో తన గొర్రెల పాకలో తోలి వెళ్లాడు.. గురువారం ఉదయం వచ్చి చూడగానే మందలోని 70 గొర్రెలు, మృతి చెంది పడి ఉండగా, 20 గొర్రె పిల్లలకు గాయాలయ్యాయి. కుక్కల దాడి చేయడంతోనే మృతి చెందాయని రైతు వాపోయాడు. ఘటనా స్థలాన్ని వెటర్నరీ డాక్టర్, గ్రామస్తులు సందర్శించారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

రాజాపేట: పురుగుల మందు తాగిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. గురువారం రాజాపేట ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకర్‌రాజు గ్రామానికి చెందిన ఆత్కూరి రాములు, మల్లేశ్వరి దంపతులకు ఇద్దరు కుమార్తెలు సంతానం. వారి పెద్ద కుమార్తె మానస(25) ఏడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన మంతెన సుమన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి ముగ్గురు కుమారులు సంతానం కాగా.. ఒక కుమారుడు మృతిచెందాడు. మానస గత సంవత్సరం నుంచి తన పిల్లలతో కలిసి మండలం బొందుగుల గ్రామంలోని ఓ మామిడి తోటలో కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. కాగా మంగళవారం ఉదయం మానస మామిడి తోటలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. చికిత్స నిమిత్తం ఆమెను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందింది. తన కుమార్తె మృతికి నాగరాజు అనే వ్యక్తి కారణమని మానస తల్లి గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జాతీయ చేనేత దినోత్సవం



ఆలేరులో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీలు



రామన్నపేటలో..



చౌటుప్పల్‌లో..

భువనగిరి : పట్టణ కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హ్యాండ్లూమ్ టెలికాత్ క్లాత్ అండ్ యార్న్ మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రజుమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం , సెక్రటరీ భిక్షపతి, రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, పాండు, కృష్ణమూర్తి, యాదగిరి, అమరలింగేశ్వర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. చిన్నకొండూర్ చౌరస్తాలోని ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ కాంస్య విగ్రహానికి పలువురు చేనేత నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లాత్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి శ్యాంప్రసాద్ , గణేష్, యాదగిరి, చంద్రారెడ్డి, నర్సింహ, అశోక్, భిక్షం, కరుణాకర్, కైలాసం, రామకృష్ణ, రమేష్, జగదీష్, రవి, ముత్యాలు, నర్సయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు సిరిపురం, వెల్లంకి, బోగారం గ్రామాల్లో జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సంగిశెట్టి సుదర్శన్, అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం జెల్ల వెంకటేశం, రచ్చ యాదగిరి, కోడి పాండు, జెల్ల సుదర్శన్, వనం సత్తయ్య, పురుషోత్తం, ఈపూరి సత్యనారాయణ, పున్న రమేష్, గంజి శ్రీనివాస్, వనం నర్సింహ, అయిటిపాముల పెద్దులు, పున్న దామోదర్, రావీటి రమేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మండల, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. మండల, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం భిక్షపతిలు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం చేనేత కార్మికులు ఏల ఉప్పలయ్య, దుస్స భిక్షపతి, పోచం విమల, పసునూరి లక్ష్మి, వంగరి జానయ్య, వంగరి యాదగిరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచె గోవర్దన్, నల్ల యాదగిరి, గుండు ప్రసాద్, అనబత్తుల వెంకన్న, తాటి లక్ష్మణ్, పసునూరు చంద్రయ్య, మసురం కృష్ణయ్య, చింతకింది చంద్రమౌళి, వేముల నారాయణ, జిల్లా రవిందర్, గుర్రం అంబదాస్, పోచం శ్రీను, పగడాల లక్ష్మీనర్సు, పోచం కనకసేన, ఏలూరు మత్స్యగిరి, ముశం శ్రీనివాస్, డి.హరీష్, శ్రీరాముల ప్రసాద్, బిరుదు రామకృష్ణ, పోచం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలో చేనేత కార్మికుల ఆధ్వర్యంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా దుర్గామాత ఆలయం నుంచి శ్రీఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి, పద్మ సుధర్శన్, చింతకింది రామాంజనేయులు, శంకర్, బేతిరాములు, చింతకింది సిద్దులు, యాదగిరి, రోగోటి వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

రాజాపేట : నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని రఘునాథపురం గ్రామ పద్మశాలి సంఘం నాయకులు గురువారం యాదగిరిగుట్టకు వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరెల శ్రీనివాస్, బీమనపల్లి రమేష్, గుజ్జ రామచంద్రం, భోగ ధనుంజయ, సామల పరమేష్, భాస్కర్, కటుకం రమేష్, నాగేష్, బింగి రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికులను సన్మానిస్తున్న మాజీ ఐపీఎస్ చిరంజీవులు

చేనేత కార్మికులకు రాష్ట్ర స్థాయి అవార్డులు





సంస్థాన్ నారాయణపురం : అవార్డు అందుకుంటున్న సామల భాస్కర్ , కొలను శంకర్

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన సామల భాస్కర్, కొలను శంకర్‌లు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. గూడ పవన్ జాతీయ చేనేత అవార్డు అందుకోవడానికి న్యూఢిల్లీ వెళ్లడంతో అవార్డు తీసుకోలేకపోయారు.

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి శ్రీహరి గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కమిషనర్ శైలజా రామయ్యర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డు రావడంపై శ్రీహరి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



భూదాన్‌పోచంపల్లి : అవార్డు అందుకుంటున్న మంగళపల్లి శ్రీహరి

ఊరంతా కలియ తిరిగి.. సమస్యలు తెలుసుకుని

- పల్లెనిద్రలో భాగంగా దూదివెంకటాపురంలో పర్యటించిన కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఉదయం గ్రామంలోని వీధుల్లో కలియ తిరిగారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఇటీవల తాటి చెట్టు పైనుంచి కింద పడి మృతి చెందిన గీత కార్మికుడు శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి వెంటనే ఎక్స్‌గ్రేషియా అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామం నుంచి ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. మురుగు కాలువల నిర్మాణం, శ్మశాన వాటికకు దారి ఏర్పాటు, పాఠశాల, అంగన్‌వాడీలకు పక్కా భవనాలు నిర్మించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జెడ్పీసీఈఓ శోభారాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు



మొక్క నాటుతున్న కలెక్టర్

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి



చౌటుప్పల్ : మొక్కలు నాటుతున్న మున్సిపల్ అధికారులు, విద్యార్థులు



మోత్కూరు : పాడిచేడులో మొక్క నాటుతున్న మండల ప్రత్యేకాధికారి సురేష్

భువనగిరిటౌన్ : వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ రామలింగం అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండల రావు, సహాయక ఇంజ నీర్లు, అధికారులు పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

మోత్కూరు : ప్రజలను భాగస్వాములను చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాలను విజయవంతం చేయాలని డీఆర్‌డీఏ అదనపు అధికారి, మోత్కూరు మండల ప్రత్యేకాధికారి గుర్రం సురేష్ అన్నారు. మండలంలోని పాడిచేడు గ్రామంలో గురువారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి.బాలాజీ, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి లోడె రమేష్, ఏపీఓ కరుణాకర్, జాఫర్, వీరస్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

గుండాల : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ దేవేందర్‌రావు, ఎంపీఓ సలీమ్, ఏపీఓ ఇమ్మాన్యుయల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్, ఎఫ్ఏ నవనీత, అంగన్‌వాడీ టీచర్ మహేశ్వరి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలని ఎంపీడీఓ జె. రాములు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు కప్రాయపల్లి, సర్వేపల్లి గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐ రవిచంద్ర, ఎస్ఐ సత్యనారాయణ, క్రాంతి, ఏపీఓ రమేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో గురువారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్‌కుమార్ గురువారం నిర్వహించారు. అనంతరం మొక్కను నాటి నీళ్లు పోసారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ రాములు అన్నారు. గురువారం మండలంలోని బోగారం, జనంపల్లి గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. జనంపల్లి ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవూఫ్‌అలీ, ఏపీఓ పి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు అయ్యపురెడ్డి, రమాదేవి ఎక్సైజ్ సిబ్బంది రావోజీ, కృష్ణారెడ్డి, నరేందర్, గౌడసంఘం అధ్యక్షుడు శంకరయ్య నర్సింహ, సత్తయ్య, భిక్షమయ్య, సైదులు, యాదయ్య, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గురువారం వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అనురాధ, కార్యదర్శి భాస్కర్‌రెడి పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, లక్ష్మి కాంత్ కుమార్, పరుశురాం, నాగరాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహిం చి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ మేనేజర్ అంజయ్య, ఆర్ఐ శ్రీధర్‌రెడ్డి, ట్రినిటి స్కూల్ చైర్మన్ కెవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్‌ఉజ్జిని మంజుల, కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ గుత్తా గోపాల్‌రెడ్డి, హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్ పాల్గొన్నారు.

బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు.

శాంతినికేతన్ స్కూల్‌లో

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్‌లో గురువారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధా, లలిత, శారద, సంధ్య, నవనీత, రవళి, రమ్య, అనూష, జ్యోతి, మాధవి, లక్ష్మి, అఫ్రీన్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు మాత్రలు వేయించాలి

భువనగిరి : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 19 సంవత్సరాల లోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడా రు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మనోహర్, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు శిల్పిని, యశోద, రామకృష్ణ, సుమన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని యాదగిరిగుట్ట ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నులిపురుగుల దినోత్సవంపై ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు కార్యక్రమంలో మండల వైద్యాధికారి పావని, ఎమ్ఈవో శరత్ యామిని పాల్గొన్నారు.

మోత్కూరు : పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని మోత్కూరు మండల ప్రత్యేక అధికారి గుర్రం సురేష్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ డి.బాలాజీ, డాక్టర్లు హేమంత్‌కుమార్, అమరావతి, మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి, అరవిందరాయుడు, సీహెచ్‌వో దేవకి, హెల్త్ సూపర్‌వైజర్ ఊర్మిళ పాల్గొన్నారు.

రామన్నపేట : పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేయించాలని ఎంపీడీఓ రాములు కోరారు. ఈనెల 11న నిర్వహించే నులి పురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహణ గురించి గురువారం సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అశ్విని కుమార్, సీడీపీఓ వెంకటరమణ, ఆర్ఐ శోభ, ఎంపీఓ రవూఫ్‌అలీ, హెచ్ఈఓ గోపాల్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని జయప్రదం చేయాలని వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములునాయక్ పాల్గొన్నారు.

మండల విద్యాధికారుల పాత్ర కీలకం

- వయోజన విద్యా సంచాలకులు ఉషారాణి



మాట్లాడుతున్న ఉషారాణి

భువనగిరి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను అమలు చేయడంలో మండల విద్యాధికారులు పాత్ర కీలకమని వయోజన విద్యా సంచాలకురాలు ఉషారాణి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మండల విద్యాధికారుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాల పర్యవేక్షణ సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సందర్శన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి మండల విద్యాధికారి తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను కనీసం ఒక పిరియడ్ మొత్తం పరిశీలించాలని చెప్పారు. సమావేశంలో డీఈఓ సత్యనారాయణ, ఏడీ ప్రశాంత్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారులు శ్రీహరి అయ్యంగార్, నరహరి, అఫ్జాన్, సీహెచ్ రాధ, పెసరు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమానికి వయోజన విద్య సంచాలకురాలు ఉషారాణి హాజరై మండల రిసోర్స్ పర్సన్లకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట పీడీ రంగారెడ్డి, అండాలు, ఏపీజీవీ నర్సింహారెడ్డి, పెసరు లింగారెడ్డి, ఆర్పీలు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులకు షూ అందజేత

భువనగిరి : మండలంలోని చీమలకొండూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఠాగూర్ విశ్వజిత్ సింగ్ ఆధ్వర్యంలో షూ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రాయగిరి మల్లేష్, పల్లెర్ల ఐలమ్మకు రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి, మాజీ వార్డు సభ్యులు అర్జున్, నల్లమాస రాజుగౌడ్, రాంబాబు, వెంకటేష్, నరసింహ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో మల్లారెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోల సత్తయ్య, నాయకులు సోలిపురం రాంరెడ్డి, చుంచు శ్రీనువాస్, చుంచు నాగరాజు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మల జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత బీమ్ సేన్ గురువారం రూ. 40 వేల రూపాయల విలువైన పుస్తకాలతో పాటు ర్యాక్‌లను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సమాఖ్య అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లా రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌లు వెంకటేష్, రేసు భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, రాజ్‌కుమార్, స్వామి, అశోక్, శ్రీశైలం, వరలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావుకు గురువారం పలువురు బీజేపీ నాయకులు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, పోచం సోమయ్య, వెంకన్న, దయ్యాల కుమార్, గూడె మధుసూదన్ యాదవ్, సైదులు, గజరాజు కాశీనాథ్, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

రామన్నపేట : రక్షాబంధన్ వేడుకలను గురువారం ఎస్ఎఫ్ఐ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.నాగరాజుకు, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, రాము, అక్షిత, అలేఖ్య, తేజశ్రీ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధులకు డుమ్మా.. విందుకు హాజరు

మోత్కూరు : మోత్కూర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు, సిబ్బంది గురువారం విధులకు డుమ్మా కొట్టి చౌటుప్పల్ దగ్గరలోని సరళ మైసమ్మ దేవాలయం వద్ద ఓ విందులో పాల్గొన్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. కార్యాలయంలో మాత్రం భువనగిరి లో మీటింగ్ ఉందని చెప్పినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. వివరణ కోసం స్థానిక ఏడీఈ ,ఏఈలకు ఫోన్ చేయగా ఇద్దరి ఫోన్లు స్విచ్ ఆఫ్ అని వస్తున్నాయి.

ఉద్యోగ భద్రత కల్పించాలి

భువనగిరి : 104 సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ తెలంగాణ 104 కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు గురువారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి తమకు వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుంద న్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు గాదె శ్రీనివాస్, సురేష్, ముదిగొండ శివప్రసాద్, ఈగ వెంకటరమణ, వట్టిపల్లి మహేష్, శివకుమార్, మల్లయ్య, వసంత పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

బీబీనగర్: ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి రమణారెడ్డి అన్నారు. మండలంలోని బీబీనగర్, కొండమడుగు, వెంకిర్యాల తదితర గ్రామాల్లో పీఏసీఎస్, పర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఏడీఏ వెంకటేశ్వర్ రావు, ఏఈఓలు ఉమా మహేశ్వరి, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

భువనగిరి : సీపీఎం సీనియర్ నాయకుడు రాసాల వెంకటేశ్ మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని బస్వాపురం గ్రామంలో గురువారం రాసాల వెంకటేష్ మృత దేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటేశ్ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడగు నర్సింహ, పలువురు నాయకులు నాయకులు పాల్గొన్నారు.

పోచంపల్లిని సందర్శించిన విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : సికింద్రాబాద్ కొంపల్లిలోని శివశివానీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇండస్ట్రీయల్ టూర్‌లో భాగంగా గురువారం పోచంపల్లిని సందర్శించారు. చేనేత గృహాలు, కళా పునర్వి హ్యాండ్లూమ్ యూనిట్, టూరిజం పార్కును సందర్శించి మగ్గాలు, నూలు, చిటికి కట్టడం, రంగుల ద్దకం, డిజైన్లు వేయడం, చేనేత ప్రక్రియలను పరిశీలించారు. చేనేత కార్మికులతో మాట్లాడి వారి పనితీరును తెలుసుకున్నారు. వారివెంట అధ్యాపకులు వెంకటేశ్వర్లు, మాధవిలత ఉన్నారు.